
# ప్రియా! ఓ ప్రియా

— ఎమ్. జయశ్రీ



అదేం లాభం లేదమ్మాయ్..? ఈ వేసవి కాలం వచ్చిన దగ్గరి నుంచీ నేను అంటుకొంటేనే కరుస్తున్నావ్. ఈ రోజు ఫ్యాన్ తెచ్చానుగదా... ? ఈ రాత్రంతా అసలు మనం నిద్రే పోగూడదు... ఏమిటా చూపులు ...

"వీణా .... వీణా...."

"ఏమిటా గావుకేకలు! ఇక్కడే వున్నాను"

"ఓహ్.... ఏమిటీ అవతారం... ఛ్ఛ."

"కనపడ్డంలా...? అయినా ఈ రేకుల కొంపలో ఎండలు మండిపోతుండే జిడ్డు కారే ముఖంతో ఉండక ఎలా వుంటాను. అందులోనూ..."

"సర్లేండి... ఏమయిందేమిటిప్పుడు నాకు."

"ఏమీ కాలేదు. అసలు వీణకున్న సున్నితత్వం ఆ స్వరాలను మీటితే వచ్చే మృదు మధుర శబ్దం.. ఆహా... తలచుకొంటేనే ఒళ్ళు పులకరిస్తుంది," కానీ నీ గొంతులో...

"ఇంటికొచ్చిన దగ్గర్నుంచి నన్ను ఎగతాళి చేయుటమే మీ పని.."

"కాక ... నీ కసలు బుద్ధుందా! మొగుడింటి కొచ్చే వేళకు చక్కగా స్నానం చేసి.. ఘుమ ఘుమ లాడుతూ వుండాల్సింది పోయి.... ఆ చెమట కారుతూ..."

"నేను స్నానం చేసి పట్టుమని పది నిముషాలు కాలేదు. అయినా ఈ ఎండా కాలంలో చెమట పోయుటం సాధారణం, అందులోనూ..."

"ఆ... ఆ... ఆ విషయం ఇప్పుడు ఎత్తకు. అదేమంటే 'ఫ్యాన్' కొనలేదని నా మీదకే దండెత్తుతావు"

"సర్లేండి... రోజూ వుండే వాదనేగా ఇదుగో... ముందు కాఫీ తాగండి, మళ్ళీ నేను స్నానం చేసి వస్తాను."

"ఓకే. నేను వీధి చివరి వరకూ వెళ్ళొస్తాను"

"ఊ... ఇప్పుడు ఫ్రెష్ గా వున్నావు. ఇవిగో మల్లెపూలు తెచ్చాను... ఇలారా?"

"మీకిదేం అలవాటండి. .... పూలు మీరే పెడతానంటారేమిటి!"

"అది అంతే? వెనక్కు తిరుగు... అబ్బ ఇలా గుండెల్నిండా మల్లెల వాసన పీల్చుతూ నిన్ను ఇలా... హత్తుకొంటే..'

"చాల్లెండి... ఎవరయినా వస్తారు"

"ఊ హు... వదిలేది లేదు"

"అబ్బా......"

"........."

"ఛీ... వదలండి.. ఒక ప్రక్క నేను ఊపిరాడక చెమటతో చస్తుంటే ఏమిటా... మీరు... అసలింతకీ కనీసం ఈ నెలలో నయినా ఫ్యాన్ కొంటారా లేదా! ఫ్యాన్ కొనే వరకూ మీతో మాట్లాడేది లేదు."

"ఏమిటా కంపు. అయినా ఆ బోడి ఫ్యాన్ కొంనటం ఎంత సేపేంటి" రేపు మా డి.ఎ. ఎరియర్స్ వస్తాయి. రేపు సాయంత్రం వస్తూ ప్రియతో వస్తాను.

"ప్రియా?... ప్రియ ఎవరు"

"అదేనోయ్... క్రొత్తగా మార్కెట్‌లో కొచ్చిన ఫ్యాన్!"

"నిజం?"

'ఒట్టు... ఇదిగో కావాలంటే ఒక పని చేయి. నేను ఫ్యాన్ తీసుకురాకపోతే మీ అమ్మగారింటికి చెక్కేయ్?.

సరే చూద్దాంగా"

"మరి ఈ శుభ సందర్భంగా .... ఒక్కసారి....

ఊ... చెప్పినట్టు వినాలి"

"ఊహూ... ఊ... మీరు... మరీ మొండి"

"ఇక మాట్లాడకు......"

# మీ సమస్య నా జవాబు

**కె.ప్రభావతి** (రాజమండ్రి)

**నాకు చాలా తరచుగా— కనుబొమ్మలమధ్యన విపరీతంగా నొప్పి వస్తోంది. వాపువుంటుంది... కళ్ళక్రిందకూడా... రిపోర్ట్ పంపుతున్నా నక్కయ్యా... మా అత్తగారు నాటువైద్యం చేయించాలనీ — కాలిపిస్తే— నొప్పి పోతుందనీ అంటు న్నారు... వత్తిడి తెస్తున్నారు... అతి కష్టం మీద బాధను నిగ్రహించుకుంటూ — ఈ ఉత్తరం వ్రాస్తున్నాను... కాల్పించుకుంటే నొప్పి శాశ్వత నివారణ అవుతుందా?...**

ఏ ధనుర్వాతమో వస్తే— నీ జీవితమే శాశ్వతంగా ముగిసిపోతుంది. ఆ మూర్ఖులతో పాటు నువ్వు మూర్ఖంగా ఆలోచిస్తున్నావు. నువ్వు వ్రాసిన దాన్ని బట్టి — నీకు "సైనోసైటిస్" అని స్పష్టంగా 'తెలుస్తోంది.ఏ ఇ.ఎన్.టి. సర్జన్ తోనో — పరీక్ష చేయించుకుని తగిన ట్రీట్‌మెంట్ తీసుకోటం మంచిది కానీ — మూర్ఖంగా వాతలు పెట్టించుకుని ప్రాణం మీదకు తెచ్చుకోవద్దు.

**ఆర్.ప్రమీల** (గుంటూరు)

**ప్రేమించటం నేరమా?...**

అవును. ఏ మాత్రం అర్హతలేని వ్యక్తిని గుడ్డిగా ప్రేమించటం నేరమే... నిజమైన ప్రేమను అర్థం చేసుకుని— అందుకోలేని మూర్ఖుడికోసం నీ జీవితం నాశనం చేసుకోవద్దు. దురదృష్టవంతుడు అతనేగానీ నువ్వుకాదు. పవిత్రప్రేమను అందుకోటానికి అర్హత కావాలి. స్వేచ్ఛనే అమ్ముకున్న ఆ పిరికిపంద నీకేదో చేస్తాడనుకోటం పిచ్చితనం. ఇప్పటికైనా కళ్ళు తెరవటం మంచిది.

**ఆర్.శాలిని** (తాడేపల్లిగూడెం)

**నాకు బ్రతకాలని లేదు...**

చనిపోవాలనే నిర్ణయం తీసుకోటానికి నువ్వేం పాపం చేశావని! మనిషిని నమ్మి— సర్వం అర్పించి, దాదాపు పిచ్చిదానివై పోయావు. నువ్వు చేసింది పాపం కాదు. అమాయకంగా చేసిన అపాత్రదానం. నీకోసం సర్వం అర్పించే వారికోసం నువ్వేది చేసినా అర్థం వుంది. నిన్నూ — నీ ప్రేమనూ అర్థం చేసుకోకుండా అలక్ష్యం చేసే వారికోసం క్రొవ్వొత్తిలా కరిగిపోవటం — విజ్ఞతకాదు.

**పి.రవీంద్రనాథ్** (విజయవాడ)

**కె.రామం** (గుంటూరు)

**మాకు విపరీతంగా సిగరెట్లు త్రాగే అలవాటుంది. ఒకే రూమ్‌లో స్నేహితులంగా కష్టసుఖాలు పంచుకున్న మేము — ఈ సిగరెట్ త్రాగే దురలవాటును కూడా పంచుకుని ఇప్పుడు పూర్తిగా బానిసలై — చైన్‌స్మోకర్స్ ఐపోయాము...**

పొగాకులో వుండే 'నికోటిన్' అనే విషపదార్థం వల్ల శరీరారోగ్యం దెబ్బతింటోంది. 60 మిల్లీ గ్రాముల నికోటిన్‌కి ఒక మనిషిని చంపగల శక్తి వుటుంది. పీల్చిన పొగలో వున్న 4వ వంతు 'నికోటిన్' ఆరు సెకండ్లలోనే మెదడును చేరుతుంది. గుండెదడా— రక్తపోటూ, రక్తనాళాలు కుంచించుకు పోవటం లాంటి దుష్ఫలితాలు కన్పిస్తాయి. శరీరంలో వున్న పటుత్వం పోతుంది. సగటున రోజుకు 21 సిగరెట్లు త్రాగె వ్యక్తి "లంగ్ కేన్సర్"కి లోనయ్యే అవకాశాలున్నాయి. రక్తనాళాలు తమ మామూలు స్థితిని కోల్పోయి

• THROMBO ANGITIS OBLITERANS అనే వ్యాధి వచ్చే అవకాశాలున్నాయి. చైన్‌స్మోకర్స్ గుండె జబ్బుల్ని కొనితెచ్చుకుని — జీవిత కాలాన్ని తగ్గించుకుంటున్నారు. పొగత్రాగే వారికే కాకుండా — ఆ పొగను పీల్చే అతి సన్నిహితులక్కూడా — పైనచెప్పిన ఫలితాలు రావచ్చు. అలవాటును ఒకేసారి మార్చుకోటం ఎవరికీ సాధ్యం కాదు. వారానికొక సిగరెట్ చొప్పున తగ్గించినా క్రమంగా ఆ అలవాటును మానుకోవచ్చు. అదైనా పొగను లోపలకు పీల్చకుండా— బైటకి వొదిలేస్తే మంచిది.

**పి.ఎస్.అనూరాధాదేవి** (మద్రాస్)

**ప్రేమ పవిత్రం— పెళ్ళి పవిత్రం— నిజమే— మరి — ఇల్లాలి ప్రేమలో — ప్రియురాలి ప్రేమలో — ఎవరి ప్రేమకు పవిత్రత ఎక్కువుంటుంది?...**

అసలు 'ఇల్లాలూ— ప్రియురాలూ' అంటూ విడదీయటమే తప్పు. నిస్వార్థమైన పవిత్రప్రేమ ఎవరిలో వుంటే — ఆ స్త్రీకి ఇల్లాలిగా పట్టం కట్టాలి. సమాజపరమైన బంధాలు — శరీరాలనే బంధించేవిగా వుండి— అవి అనురాగాన్నీ — అప్యాయతనూ కాకుండా — హక్కునూ— అధికారాన్నీ చూపించేవిగా వున్నప్పుడు — వాటికి దర్పణం పట్టే స్త్రీ— ఇల్లాలి స్థానంలో వున్నా ఇల్లాలు అన్పించుకోదు. అనుబంధాలు మనసుకు సంబంధించినవి. అన్నిటికీ అతీతమైనవి. వాటికి మరే బంధలూ పోటీకి రాలేవు రావు.

**ఆర్.ఎస్.సుధారాణి** (హైదరాబాద్)

**మాకు వివాహం జరిగి సంవత్సరం అయింది... ఆయన నన్ను చాలా ప్రేమగానే చూస్తారు... ఐతే — అప్పుడప్పుడు పరధ్యానంగా దీర్ఘాలోచనలోకి వెడుతారు... వారి మనసులో వేరే అమ్మాయి వుందేమోనన్న అనుమానంగా వుంది... అంతే కాకుండా... ఇటీవల నాకు ఎడమవేపుగా పొత్తికడుపులో నొప్పి వస్తున్నా... అదే పోతుందని పట్టించు కోటంలేదు... 24 గంటల జబ్బుతో (అపెండిక్స్‌తో) వచ్చిపోతానని భయంగా వుంది...**

ఈ అనుమాన పిశాచం నిన్నేస్థితికి తీసుకువెడుతుందోనని ముందర నీకు భయంగావుంది. పరధ్యానంగా వుండటానికి కారణాలు అనేకం వుంటాయి. లేని పోని అనుమానాలతో పండంటి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు. ఎడమ వైపు పొత్తికడుపులో నొప్పిని గురించి నీ అంతట నువ్వే 'డయాగ్నొసిస్' చేస్తే ఇంక డాక్టర్లు ఎందుకు! అతి తెలివితో స్వయం నిర్ణయాలు తీసుకోటం మంచిదికాదు.

*

---

"వీణా... నా వీణా... వచ్చేశాన్ ప్రేయ సమేతంగా?"

"......?"

"ఒయ్... ఏమిటా ఏడుపు ముఖం... మాట్లాడవే!"

"......"?

"ఏమిటి సూట్‌కేస్ సర్దావు! ఓహో... నామీద నమ్మకం లేక నేను ఫ్యాన్ తీసుకురాననుకొని మీ పుట్టింటికి చెక్కేయాలను కొన్నావు కదూ?"

"అదేం కాదు. అసలు విషయం తెలిస్తే..."

"ఆ .... నాకు తెలుసులే? అసలు నీకు నీ మొగుడి సమర్థత మీద నమ్మకం లేదు. ప్చ్.. ఏం చేద్దాం? పోనీలే నీ నమ్మకాన్ని వమ్ము చేస్తూ మీ యిష్ట ప్రకారం ఫ్యాన్ తెచ్చాను కదా?"

మీ సమర్థత మీద ఇప్పుడే కాదు ఎప్పటికీ నమ్మకం లేదు. సర్లేండి నన్ను బస్ ఎక్కిస్తారా!"

అదేం.... లాభం లేదమ్మాయ్...? ఈ వేసవి కాలం వచ్చిందగ్గర్నుంచి నేను అంటు కుంటేనే కరుస్తున్నావ్. ఈ రోజు ఫ్యాన్ తెచ్చాను కదా, ఈ రాత్రంతా మనం అసలు నిద్రే పోకూడదు. ఆ.. ఏమిటా చూపు... మాట్లాడవేంటి!

మూడు నెలల కరెంట్ బిల్ కట్టే బకాయి ఉన్నారంటూ ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ వాళ్ళు 'ఫీజు' పీకెళ్ళారు. బిల్ కట్టే వరకూ కనక్షన్ ఇవ్వరట. మీరు ఇప్పట్లో ఆ బిల్ కట్టలేరు. అందాక నేను మా ఇంటి కెళతాను."

"ఆ,.........!"

*